

# ఘనమైన పెళ్ళి



డాక్టర్ సోమిరెడ్డి(పెళ్ళకూరు)జయప్రద

"నాన్నా! నాకూ..." నా పద్దెనిమిదేళ్ళ కూతురు సంకోచంగా అడిగింది. బుక్‌లో నుండి తలెత్తి అడిగాను.

"ఏంటిరా? ఏం కావాలి?"

"నాన్నా! నేను నరేష్‌ని ప్రేమించాను"

బెదిరిపడి తలెత్తాను.

"వాళ్ళు బాగా ధనవంతులు కదమ్మా!" మెత్తగా అన్నాను. తప్పుతుందా? ఆడబిడ్డల్ని వరుసగా కన్న పేదతండ్రిని నేను.

"నరేష్ నన్ను ప్రేమించాడు నాన్నా!" ఛెళ్ళున చెంపమీద కొట్టాలనిపించింది. నరేష్ ప్రేమించొచ్చు. ఈమెగారు ప్రేమించడమెందుకు?"

నాలో రేగిన ఆవేశానికి, మనసులోనే జోల పాడాను. ఆవేశపడి, నా మంచితనంతోనో, నిగ్రహంతోనూ, అసమర్థతతోనో, నేను ఇంతవరకు సంపాదించిన 'సాత్వికుడు రామారావు' అనే బిరుదు పోగొట్టుకోవడం తప్పిస్తే..."

కాదంటే... కాదన్న తండ్రిని, ఇంతకాలం తల్లీ దండ్రీ తానై పెంచిన తండ్రినైన నన్ను తృటిలో కాలదన్ని వెళ్ళిపోగలదు నా కూతురు... ఈ తరం

నాగరికురాలు. కానీ, దానికీ, నాకూ దిగులు లేదు. ఒక పిల్ల ఈ విధంగానైనా నన్ను కట్నం ఇచ్చే బాధ నుంచి విముక్తుణ్ణి చేస్తే అదృష్టవంతుడ్నే కానీ, ఆ పిల్లాడు మోజు తీరాక, నిరాధారమైన నా కూతుర్ని వదిలేస్తే... అమ్మో!..."

ఎంత స్వార్థం నాలో! అలా ఆ పిల్లాడు వదిలేయక పోతే, నా కూతురు లేచిపోయినా, పర్వాలేదన్న మాట.

ఇది స్వార్థమా? కాదు, సంప్రదాయాన్ని సైతం, లెక్కచేయని ఈ ఆలోచన ఏమిటి? ఎక్కడ నుండి పుట్టింది? ఎలా పుట్టింది?

జవాబు సిద్ధంగానే ఉంది. అది నా పేదరికంలో నుండి పుట్టింది.

"ఒప్పుకోండి నాన్నా!" ఆశగా చూసింది కవిత.

తొలిసారిగా, నన్ను తండ్రిని చేసిన గర్వంతో, నా భార్య నా ఒళ్ళో పడుకోబెట్టిన నా పెద్ద కూతురు.

"వాళ్ళు పెద్దవాళ్లు కదమ్మా! నిన్ను కట్నం లేకుండా చేసుకునే ఔదార్యం వాళ్ళకు ఉండొద్దామ్మా?" అలా అనేసి, నాలో నేను నవ్వుకున్నాను.

ఆ ఔదార్యం వాళ్లలో ఉండకపోవడం అనే వాస్తవికతని తను తప్పుపడుతున్నాడా? తన కూతుర్ని ఏ ఉద్యోగమూ లేని ఏ అనామకుడికో ఇవ్వగలడా? ఇవ్వలేడు. తన కూతుర్ని భోగ భాగ్యాలలో పారేయాలనే దురాశ తనకి లేకపోవచ్చుగానీ, తన పాటి మనిషిని తన కూతురికి తోడు ఇవ్వాలని, తను కోరుకుంటున్నాడు. అలాగే నరేష్ తల్లిదండ్రులూ కోరుకోవటంలో అన్యాయం ఏమీ లేదు కదా!

"ఏమిటి నాన్నా! ఆలోచిస్తున్నారూ!"

"ఏమీ లేదమ్మా! వాళ్ళు ఒప్పుకుంటారా? అని".

"నరేష్ ఒప్పిస్తానన్నాడు నాన్నా! ఒక్కసారి... ఈ రోజు వాళ్ళ దగ్గరకెళ్తే..." ఆజ్ఞాపిస్తూ, అభ్యర్థిస్తోంది నా కూతురు.

"అలాగేనమ్మా".

నా జవాబు, నా కూతురి కళ్లల్లో కాంతిని నింపింది. ఇలా వరుసగా ఎంతమంది కూతుళ్ళ కళ్ళల్లో తను కాంతిని నింపాలో! ఎన్నిసార్లు తనలో జీవకాంతిని హరింపజేసుకోవాలో?...

"ఎప్పుడెళ్తారు నాన్నా!?"

తలెత్తి కవిత కళ్ళల్లోకి చూశాను. ఆ కళ్ళల్లో కొంత విసుగు, తన పెళ్ళి ఎప్పుడు చేస్తారు? అని తనే అడుగుతోంది. తన తరంలో అయితే, ఆనాటి ఆడపిల్లలకు తండ్రి ఎదురుగా కూర్చుని పెళ్ళి చూపుల్లో తలెత్తి పెళ్ళి కొడుకుని చూసే ధైర్యమైనా ఉండేదా? మనసులో చూడాలనున్నా...!

ఎంత పిచ్చివాడు తను? తను కోరుకున్నట్టు కాలం మారలేదూ? మరి మారిన కాలం పట్ల ఈ ఆక్షేపణ ఎందుకు?

ఆ రోజు సంకోచిస్తూ, సిగ్గుపడుతూ ఆ బంగళాకెళ్ళి మా అమ్మాయిని, మీ అబ్బాయికి చేసుకోండని అడిగినప్పుడు... "అలాగే! మా అబ్బాయి కూడా చెప్పాడు." అని వియ్యంకులు అంగీకరించినప్పుడు ఆ క్షణంలో వాళ్ళ కాళ్ళు పట్టుకోవాలనిపించింది. కానీ, ఇప్పుడు దుబారాగా సాగిపోతున్న ఈ పెళ్ళి ఖర్చు కోసం ఏ కాబూలీవాలా కాళ్ళు పట్టుకోవాలి?

మూడు నెలల నాడు పెళ్ళి నిశ్చయం చేసుకున్న నాటి నుండి, వాళ్ళ కోరికలు విన్నప్పటి నుండీ, పెళ్ళి ఖర్చులకని బల్లక్రింద చేతులు పెట్టక తప్పడం లేదు.

తనకు అలవాటు లేని పని కదా! పది వేలైనా కూడేయొచ్చనుకుంటే, చిత్రంగా పాతికవేలు కూడాయి.

"నాన్నా! పెళ్ళిమండపం ఘనంగా కట్టించాలట!" అన్న కూతురి కోరిక చిన్నదే అనుకున్నాడు తను. కానీ ఇదేవిటీ! అంత అడుగుతున్నాడు?".

"ఘనంగా కట్టమన్నారు కదా సార్! " తేరుకుని అన్నాడు పూలబ్బాయి. రంగారెడ్డిగారి వియ్యంకుడ్నింత పేదవాడుగా ఊహించి ఉండడతను.

"ఘనంగా అంటే మరీ యాభై వేలటోయ్! నువ్వు పువ్వులతో కడ్తున్నావా... ముత్యాలతో కడ్తున్నావా?"

"ముత్యాలతో అయితే చీఫ్‌గా అయిపోతుంది సార్... కానీ, రంగారెడ్డి గారి అబ్బాయి పెళ్ళి కదా సార్. వాళ్ళకది నచ్చదు సార్...!"

పాపం బేరం పోతుందని కాబోలు వినయంగా జవాబు చెప్పాడు వాడు... నా అవినయాన్ని క్షమించి.

"ఏం మాట్లాడుతున్నావోయ్ నువ్వు? ముత్యాల ఖరీదెక్కువా? పూవుల ఖరీదెక్కువా?"

పూలబ్బాయి చేతులు కట్టుకున్నాడు. అతని ప్రొఫెషన్‌లో అదొక భాగం. "ముత్యాలంటే మంచి ముత్యాలా సార్? నకిలీ ముత్యాలు. ముత్యాల్లాంటి పూసలు..."

"అయితే మాత్రం!"

"పూలు వాడిపోతాయి కదా సార్! ముత్యాలైతే మరలా మరలా వాడుకుంటాం..."


"ఓహో! అలాగా! అయినా ముత్యాల తోరణాలు ఎంత అందంగా ఉంటాయనీ!" నా మనసులో మాట పైకి చెప్పలేదు తను. ఒకసారి రంగారెడ్డిగారికి అది నచ్చదు అన్న తర్వాత దాంట్లో ఏదో మతలబు ఉండే ఉంటుంది.

ఎక్కువ ఖర్చయితే బహుశా ఎక్కువ హోదా కాబోలు...

"సరే! నీ ఇష్టం. ఇరవై వేలతో సర్దెయ్యి!" పూలబ్బాయి మాట్లాడలేదు. చిన్నగా నవ్వాడు. ఆ నవ్వు నన్ను హేళన చేసినట్లయింది. నాకు కోపం వచ్చింది. కానీ అలవాటు ప్రకారం నా కోపాన్ని నేను దిగమింగుకున్నాను. నా ఈ యాభై ఏళ్ళ జీవితంలో నాకు వచ్చిన కోపాన్ని, విసుగుని, నిగ్రహించుకోకుండా ఉండి ఉంటే తనకీనాడు 'రామారావు సాత్వికుడు' అనే ఆ మంచి బిరుదు వచ్చి ఉండేదా? ఎందుకో మంచి మీద ఈ తాపత్రయం.

"పోనీ! ఓ పాతిక వేలు...!"

""పాతిక వేలతో ఏమిటి సార్! ఐదువేలతో కూడా కట్టుకోవచ్చు. ఎవరెవరి స్థితిని బట్టి వాళ్ళడుగుతారు. మేం కడ్తాము. మాకు కావాల్సింది దాంట్లో మిగిలే నాలుగు రాళ్ళే కదా సార్!"



100% AYURVEDIC PRODUCT
గ్యాస్ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకముతో
ఇబ్బంది పడుతున్నారా?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు
క్యాప్‌జైమ్
చూర్ణము


జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము,
ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక
రకములైనటువంటి అతి ఉత్తమమైన
ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.
ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన
ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు
మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కొ,
పార్కురోడ్, విజయవాడ -1. ఫోన్: 2424133.

నాకీసారి అతని మీద జాలేసింది.

నయం కోప్పడ్డాను కాదు పాపం! నొచ్చుకునే వాడు.

"మీరేమనుకోకపోతే సార్! నిన్న రంగారెడ్డిగారు నన్ను పిలిచి మండపం ఎలా కట్టాలో, అన్నీ వివరంగా చెప్పారు. అదంతా లెక్కకట్టి వచ్చి మీతో చెప్తున్నాను సార్. యాభై వేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగా అలాంటి అలంకరణ కాదు సార్!".

నాలో శక్తి క్షణంలో క్షీణించిపోయింది. అక్కడ ఉన్న ఈజీ చెయిర్‌లో కూలబడిపోయాను.

మొత్తానికి నలభై వేలకు ఒప్పుకున్నాడు. "మరి ఆయన చెప్పినదాంట్లో ఏ కొరతా పెట్టకుండా చెయ్యాలి మరి. వియ్యాలవాళ్లతో తమాషా కాదు" వికసించిన మొహంతో ప్రసవించిన నవ్వుతో అన్నాను.

"అలాగే సార్! మీకు మాట రానిస్తానా సార్?"

నాకిప్పుడు శేషాచలంలో దేవుడు కన్పించాడు. నా బడ్జెట్ చెయ్యి దాటిపోతున్న సమయంలో, పది వేలు తగ్గించడమంటే... ఎంత భారం తగ్గించినట్టు!

"చూడండి శేషాచలం గారూ! తెలియక అడుగుతాను. నాలుగు కాళ్ళ మండపానికి, నలభై వేలు ఏ విధంగా ఖర్చు పెడతారూ?" ఏకవచనం కాస్తా, నాకు తెలియకుండానే బహువచనంలో కెళ్ళిపోయింది.

అతడు చెబ్తున్నాడు. నేను వింటున్నాను. ఊహిస్తున్నాను. ఇంద్రభవనంలా ఉంటుంది కాబోలు. తన పెద్ద కూతురికి ఎప్పుడు రాశాడో బ్రహ్మ ఈ వైభోగం!".

ఆ రాత్రి నిద్రపట్టలేదు నాకు.

పొద్దున్నే కరెంటు లైట్లు వెలిగించే మనిషి కోసం, బయలుదేరాను. అతను నా కాళ్ళు అరిగిపోయాకగానీ, ఆ సాయంత్రానికి దొరకలేదు.

దొరికాడని సంతోషపడ్తుంటే, అతను వదిలిన బాణం నేరుగా వచ్చి, నా పేదరికానికి గుచ్చుకుని బాధపెట్టింది.

చెట్టు చెట్టుకీ, పూవు పూవుకీ బల్బులు పెడ్తాడంట... ప్రహరీ గోడకు మాత్రం, మోటారుతో బల్బులు పరుగెడ్తున్నట్టు అరేంజ్ చేస్తాడట... కానీ వీడియోలు, ఫోటోలు, టీ.వి.లు ఇవి అతని పని కాదుట.

వీడియోలు, ఫోటోలకి అప్పుడే మాట్లాడేసుకున్నాను. పది వేలకు వాళ్ళ కాళ్ళు పట్టుకుని మరి రంగారెడ్డి గారు అక్కడక్కడ టీ.వి.లు పెట్టకపోతే ఊరుకుంటారా? అతనెంత అడుగుతాడో...!

* * *

"ఆ రోజు... నరేష్ తన ఇద్దరు అక్కలకు, ఇద్దరు చెల్లెళ్ళకు పట్టు చీరలు పెడితే బాగుంటుందన్నాడు"

"అంతేనా? లేక పెట్టాలని ఖచ్చితంగా చెప్పారామ్మా?" అమాయకంగా, నేను వేసిన ప్రశ్న నన్ను ప్రశ్నించింది. పెట్టమని అంతకంటే అమర్యాదగా పెద్దవాళ్ళు చెప్తారా?'

కవిత మాట్లాడలేదు. ఆమె నిశ్శబ్దం నాకు శబ్దగ్రాహ్యాన్నిచ్చింది. 'నాలుగు పట్టుచీరలంటే ఎంత లేదన్నా ఇరవై వేలు! ఎక్కడి నుండి తేవాలి?'

నా ఎదురుగా నిలబడడానికి పాపం కవిత గిల్టీగా ఫీల్ అయిందేమో! అక్కడ నుండి కదిలి వెళ్ళిపోయింది. ఏ కర్టెన్ చాటున దాగుందో! నా ఆఖరి కూతురు సంగీత. మెల్లిగా, నా దగ్గరకొచ్చి చిన్నగా అంది.

"మాకూ ఓ అన్నయ్య ఉంటే ఎంత బావుండేది నాన్నా!" పద్నాలుగేళ్ళ నా కూతురి ఆంతర్యం నాకు బోధపడింది. బయటకు అనడానికి నా పెద్దరికం ఒప్పుకోవటం లేదుగానీ, నాకూ ఆ క్షణంలో అలానే అన్పించింది.

'నాకూ ఓ కొడుకుంటే వాడి పెళ్ళికి నా కూతుళ్ళకు నేను పట్టుచీరలు కొనివ్వక్కరలేదు కదా...! అని.

'అంటే... అంటే... నా కళ్ళల్లో ఈ రోజు నిలిచిన కన్నీళ్ళ నీడని, నాకు లేని నా కొడుకు అత్తగారి కళ్ళల్లో చూడాలనే నీచమైన ఆలోచన క్షణకాలమైనా తనలో ఎందుకు రేగినట్టు? నిద్రపోయిన నా సంస్కారం, నా మనస్సు మీద గట్టి దెబ్బే కొట్టింది.

* * *

"అన్నయ్యా! ఈ సంబంధానికి ఎందుకొప్పుకున్నావు?" షాక్ తిన్నాను. ఈ షాక్స్‌కి, నా బలహీనమైన మనస్సు తట్టుకోగలదా? నా చెల్లెలు ఇప్పుడు ఏ రాయి వేస్తుందో! నా గుండెల్లో!!

"ఏమైందమ్మా! మరలా?"

"మీ వియ్యపురాలికి నలుగురిలో వెలితి లేకుండా, అమ్మాయితో పాటు, వెండి సామాను, సారె ఘనంగా కావాలంట".

"ఘనంగా అంటే...?"

బడుగు శరీరం మీద మనస్సు ప్రభావం ఎంతగా ఉందో! నేను నిలబడలేకపోతున్నాను.




"వైద్యో నారాయణో హరి!" అని ఎందుకంటారు?

చివరలో 'పేషెంటు' 'హరీ' అంటాడు గనుక!

* * *

"హీరోయిన్" సినిమా అంతా "గుండు"తో నటిస్తే...?

"రిలీజ్ డే" నాడు సినిమా "మొదటి రీలు" ప్రదర్శించగానే "బాక్సులు" నిర్మాత ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చేస్తాయి!

* * *

"నిద్ర" చక్కగా ఎక్కడ పడుతుంది?

ప్రభుత్వ కార్యాలయాల్లో!

* * *

"విశ్రాంతి" అన్నది లేనిదెవరికి?

"సముద్రంలోని అలల"కు!

* * *

ప్రతి "మనిషి"కీ కావలసిందేమిటి?

"ఆరడుగుల నేల!"

* * *

"కొడుకులు" దేనికి?

"కొరివి పెట్టడానికి!

* * *

"డిగ్రీ" ఎందుకు?

వాంటెడ్ కాలమ్స్ చదువు (చూసు)కోవడానికి!

* * *

"మన్మథుడు" తన "అవతారం" ఎప్పుడు చాలించాడు?

నేటి "కొత్త హీరో"లు "రంగ ప్రవేశం" చెయ్యగానే!

* * *

"పరోపకారి" అయిన "మనిషి" ఎవరు?

"ఏరు దాటాక "తెప్ప"ను కాల్చేసే వాడు!

* * *

నేటి హీరోలూ, దర్శక నిర్మాతలూ "కొత్త హీరోయిన్స్"నే ఎందుకు కోరుకుంటారు?

"షూటింగ్" "రుచి" చూపించడానికి!

---

నావైపు జాలిగా చూసింది నా చెల్లెలు. "పోనీలే అన్నయ్యా! దిగులు పడకు. ఆ విషయం నేను చూసుకుంటాలే! నాకే ఆడపిల్లలు లేని లోటు [illegible] కవిత ద్వారా తీర్చుకుంటాననుకుంటాను. నువ్వు మరే ఆలోచనా పెట్టుకోకు".

ఏనాడూ నన్ను ప్రేమగా చూడని నా చెల్లెలు హఠాత్తుగా నా మీద, ఎంత కనికరం చూపించిందీ! మా అమ్మ గర్భం పునీతమై పోయింది.

* * *

లక్ష రూపాయల ప్రోనోట్ మీద అంటించిన రెవిన్యూ స్టాంపు మీద, తొలిసారిగా సంతకం పెడుతున్న నా చేయి వణికింది.

గొప్పవాళ్ళు కట్నం లేకుండా, నా కూతుర్ని తన కొడుక్కి పెళ్ళి చేసుకుంటానంటే, దానికి మురిసిపోయి, అంగీకరించడం తన మొదటి తప్పు.

మాకు ఘనంగా పెళ్ళి చేస్తే చాలు అన్నప్పుడు ఆ ఘనమైన పెళ్ళి ఖరీదు ఎంతవుతుందో ఊహించని తన తెలివి తక్కువ తనానిది రెండవ తప్పు.

అంత పెద్ద అంతస్తులో వున్నవాళ్ళు తన కూతుర్ని స్వీకరిస్తారో లేదోనని భయపడ్డానేగానీ, అంతటి వాళ్ళ ఆశలు, కోరికలు, అలవాట్లు, ఎంత ఎత్తులో ఉంటాయో గ్రహించక పోవడం తన [illegible] తప్పు.

నిశ్చితార్థం అయిన ఈ మూడు నెలలుగా, వాళ్ళ కోరికలు తెల్సుకుని తనకున్న ఈ స్వంత కొంప అమ్మి పారేసి, ఖర్చులకు వాడుకోకుండా, అందినంత అధిక వడ్డీకి అప్పు చేయడం తన నాలుగో తప్పు.

ఈ తప్పులన్నింటికీ నాకు విధించబడ్డ శిక్ష లక్ష రూపాయల అప్పు. ఈ లక్ష రూపాయలకు నెలకు వడ్డీ మూడు వేల రూపాయలు. తన నెలసరి జీతం కట్టింగులన్నీ పోను రెండున్నర వెయ్యి. ఐదు వందల డెఫిషిట్. బ్యాలెన్స్‌తో ఈ సంసారాన్నెలా ఈడ్చుకురాను?

మిగతా పిల్లల పెళ్ళిళ్ళు కావాలంటే తను మరలా బెంచి క్రింద చెయ్యి పెట్టాల్సిందేనా? అవినీతికి బానిసత్వం చేయాల్సిందేనా?

ఊహు ఆ పని తను చేయలేడు. మరో ముగ్గురి ఆడపిల్లల బాధ్యత నెత్తిన వున్న తను ఆ సాహసం చెయ్యలేడు. లంచం ఇచ్చినవాళ్ళ బాధలు, సి.బి.ఐ.వాళ్ళ కోపాలు తనకు శాపాలై ఈ ఉద్యోగం కాస్తా ఊడిపోతే, తన చిన్నారి తల్లుల జీవితాలు చిన్నాభిన్నం అయిపోవూ...?!

నేను ఓ నిర్ణయానికి వచ్చాను. నా ముగ్గురి కూతుళ్ళను దగ్గరకు పిలిచాను.

[illegible] బెదురుతూ వచ్చారు వాళ్ళు. అక్క పెళ్ళికి ఒంటిమీద ఒక కొత్త చీరైనా లేనివాళ్ళు.

"చూడండి! మీరెవరినైనా ప్రేమించదలిస్తే, మనకంటే ఒక మెట్టు తక్కువలో వున్నవాళ్ళని, మీ అబ్బ ఇవ్వగలిగిన కట్నంతో తృప్తి పడగలిగినవాళ్ళని, ప్రేమించండి, దయచేసి, మీ అక్కలా చేయకండి"

పిల్లలు బెదిరారు. నా వంక భయం భయంగా చూశారు. నా కడుపులో ఏదో గెలికినట్లయింది. నా గుండె ద్రవించింది. నా మనసు పశ్చాత్తాపపడింది.

చేతులు చాపాను.

పిల్లలు ముగ్గురూ పరుగున వచ్చి నాపై వాలిపోయారు. తిట్టినా, కొంగు వదలని పిల్లల ప్రేమే తల్లిదండ్రుల మనశ్శాంతుల్ని దోచేస్తోంది. నిట్టూర్పు తప్ప వాళ్ళకు ఏమీ ఇవ్వలేకపోయాను. ప్రేమ తప్ప నా దగ్గర ఏం మిగిలిందని ఇవ్వడానికి...?

❀